

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

మంగళవారం 27 జనవరి 2026 పేజీలు 8


# జిల్లాలో వ్యవసాయ రంగానికి పెద్ద పీట





## ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు చేరాలి

## అమరుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం సాగించిన ఎంతోమంది అమరుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం సాధించుకుందాం అన్నారు. అదేవిధంగా అనేక ఉద్యమాలు , పోరాటాల ఫలితంగా 2014. జూన్ 2న తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న విషయం అందరికీ తెలుసు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తాయని, జిల్లాలో అమలవుతున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఆయన వివరించారు. జిల్లాలో రైతు భరోసా పథకం కింద వానకాలం 20 25 గాను 5 లక్షల 26వేల698 మంది రైతులకు ఎకరానికి 6000 రూపాయల చొప్పున 717 కోట్ల 42 లక్షల రూపాయలు పంట పెట్టుబడిగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఎరువులను ఆన్లైన్ ద్వారా రైతులు ఇంటి వద్ద నుండి కొనుగోలు చేయుటకు నల్గొండ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేయడం జరిగిందన్నారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను అభ్యసించే విధంగా ఎస్ ఎల్ బీసీలు నూతనంగా నేర్పించిన కళాశాలను ప్రారంభించుకొని ఇప్పటివరకు 900 మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించామని తెలిపారు. అదేవిధంగా ఐదు ఎకరాలలో 40 కోట్ల రూపాయలతో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనాన్ని నిర్మించుకోవడం జరిగిందన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని ఐదు లక్షల నుండి పది లక్షల రూపాయలకు పెంచుతూ 1672 వ్యాధులకు చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల విద్యుత్ జిల్లాలో ఇప్పటివరకు రెండు లక్షల 48 వేల 997 మంది లబ్ధి పొందుతున్నారన్నారు. బ్రాహ్మణ ఇళ్లల్లో ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పంప్ హౌస్ పూర్తిచేసి ప్రారంభించామని, సాగర్ ప్రాజెక్ట్ పరిధిలో ఎడమ కాలువ ద్వారా నల్గొండ జిల్లాలో 1,46,000 ఎకరాలకు సాగునీరు అందించడంతో ఎనిమిది మండలాలకు లబ్ధి చేకూరుతుందని వివరించారు. ఎస్ ఆర్ వి ఆర్ డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా 361 వేల ఎకరాలకు నీరు అందించబడుతుందని, ముఖ్య ఉద్దేశం ఫ్లోరైడ్ బారి నుండి ప్రజలను రక్షించడం జిల్లాలోని 14 మండలాలకు సాగునీరు, 200 గ్రామాలకు తాగు నీరు అందించడం జరుగుతుందని (మిగతావార్త 2వ పేజీలో)

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట క్రైమ్, మేజర్ న్యూస్:** 77వ భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా జరుపుకుంటున్న వేడుకలకు విచ్చేసిన జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా న్యాయమూర్తులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, అధికారులకు, పాత్రికేయులకు, విద్యార్థినీ విద్యార్థులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ రోజు మనందరికి పండుగ రోజు. ప్రపంచంలోనే గొప్ప సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర దేశంగా భారతదేశమును నిలుపుకునేందుకు భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ గారి సారథ్యంలో భారత రాజ్యాంగం 1950, జనవరి 26న అమలులోకి తెచ్చుకున్నాం. భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం సాగించిన అమరవీరులకు, భారత రాజ్యాంగం రూపొందించిన రాజ్యాంగవేత్తలకు ఈ సందర్భంగా నా జోహార్లు అర్పిస్తున్నాను.డా. బి.ఆర్. అంబేద్కర్ నాయకత్వంలో రూపొందించబడిన భారత రాజ్యాంగం వివిధ వర్గాలకు, ముఖ్యంగా సమాజంలోని అణగారిన మరియు అణచివేతకు గురైన వర్గాలకు ప్రయోజనం చేకూర్చింది.రాజ్యాంగం గిరిజనుల మరియు షెడ్యూల్డ్ కులాల అభ్యున్నతికి, ప్రత్యేక రక్షణలు మరియు నిబంధనలను, విద్యా మరియు ఉపాధిలో రిజర్వేషన్లు, మహిళలకు ఓటు హక్కుతో సహా సమాన హక్కులు, మైనారిటీ హక్కుల రక్షణ (మిగతావార్త 2వ పేజీలో)

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పిస్తూ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి మౌలిక విలువలను బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. రాజ్యాంగ ఆత్మను పరిరక్షిస్తూ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని సూచించారు. అలాగే పోలీసు సిబ్బందికి, జిల్లా ప్రజలం దరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్గొండ డి.ఎస్.పి కొలను శివరాంరెడ్డి, ఎస్బి సిఐ రాము, 1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య, ఆర్ఐ సంతోష్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు జయరాజు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం







## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**

77 వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టర్ ఆవరణంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ మహాత్మా గాంధీ చిత్రపటాల పూలమాలవేసి నివాళులర్పించి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు అనంతరం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ముఖ్యఅతిథిగా పాల్గొని డిసిపి అక్షాంక్ష్ యాదవ్ తో కలిసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు అనంతరం వారు మాట్లాడుతూ మన జిల్లాలో మహాలక్ష్మి పథకం కింద ఇప్పటివరకు ఆర్టీసీ బస్సులో ఒక కోటి 97 లక్షల మహిళ ప్రయాణికులకు 102 కోట్ల 79లక్షల రూపాయలతో ఉచిత కల్పించామని అంతేకాకుండా మహిళా సాధికారత కింద 500 రూపాయలకే వంట గ్యాస్ ను అందజేశామని 96 కోట్ల 96 లక్షల రూపాయల విలువ గల ఉచిత విద్యుత్ను అందజేశామని రైతు భరోసా కింద ఎకరానికి ఎకరానికి 12 వేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తున్నామని 2 లక్షల 33 వేల 418 మంది రైతులకు 306 కోట్ల 46 లక్షల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది. రుణమాఫీ కింద 77 వేల 660 మంది రైతులకు 628 కోట్ల 72 లక్షల రూపాయలు రుణమాఫీ చేశామని రైతు బీమా పథకం కింద 186 మంది రైతు కుటుంబాలకు 9 కోట్ల 30 లక్షల రూపాయలు వారి నామిని ఖాతాలో జమ చేయడం జరిగింది జిల్లాలో 25వేల 203 ఎకరాలలో ఉద్యాన మల్బరీ పంటలు సాగులో ఉన్నవి గత మూడేళ్లలో 4500 ఎకరాలు చేపడం జరిగింది జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో 9 వేల 735 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి 195 కోట్ల 10 లక్షల రూపాయలు బ్యాంకు ఖాతాలో జమ చేశామని అన్నారు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించామని రోడ్లు నీటిపారుదల కాలువలకు సంబంధించి గురుకుల పాఠశాలలకు మైనార్టీ సంక్షేమ పాఠశాలలకు అన్ని శాఖలకు నిధులు కేటాయించామని వివిధ సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# బుద్ధవనం బౌద్ధ వారసత్వ అద్భుత నిర్మాణం

## ప్రకృతి వ్యవసాయ నిపుణులు నాగరత్నం నాయుడు





**నాగార్జునసాగర్ ,మేజర్ న్యూస్:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా, బుద్ధవనం ప్రత్యేకాధికారి, మల్లేపల్లి లక్ష్మయ్య ఆహ్వానంమేరకు బుద్ధవానాన్ని సందర్శించిన ప్రముఖ ప్రకృతి వ్యవసాయ నిపుణులు నాగరత్నం నాయుడు . వీరురంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలంలో కౌడిపల్లి వద్ద ప్రకృతి వ్యవసాయం చేస్తూ అంతర్జాతీయంగా పేరుగాంచారు.సోమవారం బుద్ధ వనంలోని బుద్ధపాదలకు పూలను సమర్పించిన అనంతరం బుద్ధ వనంలో పలు విభాగాలలో ఉన్నటువంటి పచ్చదనాన్ని ఆయన పరిశీలించారు.మహా స్తూపంలోని సమావేశ మందిరంలో బుద్ధవనం ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను విశేషాలను తెలియజేసే లఘు చిత్రాన్ని వీక్షించారు. వీరికి బుద్ధవనం విశేషాలను బుద్ధవనం ఆర్ట్ అండ్ ప్రమోషన్స్ మేనేజర్ శ్యాంసుందర్రావు వివరించారు. అనంతరం మహా స్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతులను వెలిగించారు.పర్యాటకులను ఆకర్షించే విధంగా పచ్చదనాన్ని ఆహ్లాదకరంగా మార్చటానికి తీసుకోవలసిన చర్యలపై బుద్ధవనం అధికారులకు సూచించారు. తక్కువ పెట్టుబడి తో ఎక్కువ దిగుబడులు సాధిస్తూ భూమి ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన వ్యాఖ్యానించారు. బుద్ధవనంలో భూసారాన్ని ఆరోగ్యవంతంగా మలుచుతూ పచ్చదనాన్ని పెంపొందించేలాగా తన వంతు సహకారాన్ని అందిస్తానని ఆయన అన్నారు.ఆయనను బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవి చంద్రలు బుద్ధవనం కండువాల తో బ్రోచర్లతో సత్కరించారు.వీరితోపాటు బుద్ధవనం డి.ఈ. శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది, నరసింహారావు వీరి వెంట ఉన్నారు.

# జిల్లాలో వ్యవసాయ రంగానికి పెద్ద పీట

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించారు. ఇద్దరమ్మాయిలు మొదటి విడతలో 18 వేల 837 గృహాలు మంజూరు కాగా అందులో 15 వేల 38 గృహాలు ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలకు ఇచ్చిన తన సందేశంలో వివిధ శాఖల ద్వారా జిల్లా అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని వివరించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీస్ శాఖ అమలు చేస్తున్న ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లడానికి కృషి చేస్తుందని, శాంతి భద్రతలను పరిరక్షిస్తున్న జిల్లా పోలీస్ శాఖను అభినందించారు. అనంతరం స్వతంత్ర సమరయోధులను సన్మానించారు.గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులు ఇచ్చిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. వారి శాఖలకు సంబంధించి అభివృద్ధిని తెలిపే విధంగా మున్సిపాలిటీ, జిల్లా వైద్య ఆరోగ్య, ఉద్యాన ,వ్యవసాయ, డిఆర్డిఏ, పోలీస్, గృహ నిర్మాణ, సంక్షేమ ,రోడ్ ట్రాన్స్పోర్ట్, ఐసిడిఎస్, అగ్నిమాపక శాఖలు రూపొందించిన శకటాలు ప్రదర్శన ఇచ్చాయి. అంతేకాక ఆయా శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ లు ప్రారంభించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ శాఖలలో పనిచేస్తూ ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ,ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు హఫీజ్ ఖాన్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి ,వివిధ శాఖల అధికారులు , తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆమనగల్లు రామలింగేశ్వర దేవాలయం చైర్మన్‌గా విద్యాసాగర్



**మిర్యాలగూడ,(వేములపల్లి) మేజర్ న్యూస్:** కాకతీయుల కాలం నుంచి ప్రసిద్ధిగాంచిన వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలోని శ్రీశ్రీశ్రీ పార్వతి రామలింగే శ్వరస్వామి దేవాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ గా బ్రహ్మదేవర విద్యాసాగర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమనగల్లు గ్రామంలో పురాతన కాలం నుండి పేరుగాంచిన శ్రీశ్రీశ్రీపార్వతి రామలింగేశ్వరదేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తన నియామకానికి సహకరించిన ఆమనగల్లు, లక్ష్మీదేవిగూడెం గ్రామపంచాయతీ సర్పంచులు పిల్లల సందీప్,ఎలికట్టి భరత్ కుమార్ లకు ప్రత్యేక కృతజ్ఞత లు తెలిపారు.పార్వతి రామ లింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ గా ఆలయ అభివృద్ధితో పాటు రామ లింగేశ్వరస్వామి ఆశీస్సులతో ఉమ్మడి గ్రామ పంచాయతీ అభివృద్ధి , కాంగ్రెస్ పార్టీబలోపేతాని కి స్థానిక నాయకులు,గ్రామ పుర ప్రముఖులు, ప్రజలతో మమేకమై పనిచేసి ఆలయ ప్రతిష్టాను పెంచేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. మార్చి నెలలో జరిగే శ్రీశ్రీశ్రీ పార్వతిరామలింగేశ్వర జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆమనగల్లు గ్రామ ప్రజలు దాతలు ఆలయ కమిటీ సభ్యులుయువకులు సహకరించాలనిఆయన కోరారు. పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ గా నియమితు లైన బ్రహ్మదేవర విద్యాసాగర్ ను పలువురు కలిసి శుభాకాంక్షలుతెలియజేశారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

వారి ప్రయోజనాలు, సామాజిక మరియు ఆర్థికన్యాయంపై ప్రాధాన్యత, అలాగే రాష్ట్ర విధానం యొక్క ఆదేశిక సూత్రాలు, సమాజంలోని పేద , బలహీన వర్గాల సంక్షేమాన్ని ప్రోత్సహించడం జరుగు తుంది. తెలంగాణ రాష్ట్రం అవతరించి పదకొండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకొన్నాం. రాష్ట్ర ప్రజల బంగారు భవిష్యత్తు కొరకు అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో ప్రథమ స్థానంలో తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయుచున్నది. ఈ సందర్భంగా జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని తెలియ చేయుటకు సంతోషిస్తున్నామన్నారు.

## రైతు పొలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**నూతనకల్, మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మారెడ్డి రాజబహదూర్ రెడ్డి తన వ్యవసాయ క్షేత్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను రైతుల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేసి రైతులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడారు.జై జవాన్ జై కిసాన్ అంటూ నినాదాలను పిచ్చి బార్డర్లో సైనికులు మన యావత్ భారతదేశాన్ని కాపాడడానికి అహర్నిశలు ఎలా శ్రమిస్తున్నారో, దేశంలోని ప్రజలందరికీ తిండి పెట్టడానికి రైతులు అంతే శ్రమ చేస్తున్నారని రైతుల యొక్క శ్రమను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని,ఆ సదుద్దేశంతోనే వ్యవసాయ క్షేత్రంలో ఆ జాతీయ జెండాను ఎగరవేయడం జరిగిందని పేర్కొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చిలుకూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో సోమవారం ఆయా ప్రభుత్వం కార్యాలయాలలో 77వ గణతంత్రదినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ధ్రువకు మార్ జాతీయ జెండాను ఆవిష్కరించి స్వతంత్ర సమరయోధులకు మండలం లోని నివాళులు అర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గిరిబాబు, పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ హనుమాన్ నాయక్, శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో వీరబాబు, బాపూజీ గంగాలయంలో గ్రంథాలయ అధి కారి ఎడ వెల్లి సర్వయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కరుణాకర్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి షరీఫుద్దీన్, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి సుభాష్, పశు వైద్యశాలలో వైద్యాధికారి వీరారెడ్డి, ప్రెస్ క్లబ్‌లో అధ్యక్షులు మల్లంవెంకటేశ్వర్లు, మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించారు

## ఉత్తమ ఫార్మసిస్ట్ గా వీరారెడ్డికి అవార్డు



**నల్గొండ మేజర్ న్యూస్:** 77వ భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా సోమవారం జిల్లా పోలీస్ పెరేడ్‌గ్రౌండ్‌లోనిర్వ హించిన కార్యక్రమంలో ఉత్తమ జిల్లా ఫార్మసిస్టుగా రాగిరెడ్డి వీరారెడ్డి కి అవార్డు జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్, డీఎంహెచ్ఓ పోట్ల శ్రీనివాస్ చేతుల మీదుగా అందుకున్నారు. జిల్లా ఔషధ అధికారిగా గత మూడు సంవత్సరాల నుండి నల్గొండలో పని చేస్తున్నాను. వైద్య ఆరోగ్య శాఖలో ఉత్తమ సేవలకు గతంలో కూడా జిల్లా అవార్డులతో, పాటు రాష్ట్ర అవార్డులు కూడా అందుకున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా, యాదాద్రి భువనగిరి జిల్లా రెడ్ క్రాస్ డైరెక్టర్ గా గత 26 సంవత్సరాల నుంచి రెడ్ క్రాస్ లో పనిచేస్తున్నారు. 52 సార్లు రక్తదానం చేయడంతో పాటు. ఆపదలో ఉన్న చాలామందికి రక్తదాన శిబిరాల ఏర్పాటు చేసి వారికి రక్తదానం అందించారు. ఈ అవార్డు ఇప్పించినందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పోట్ల శ్రీనివాస్ కు, కృతజ్ఞతలు తెలిపారు .

## క్రికెట్ కప్ గెలుచుకున్న రెయిన్‌బో విద్యార్థులు




**చింతపల్లి, మేజర్ న్యూస్:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాల్ ది రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్లో గణతంత్ర దినోత్సవ సందర్భంగా క్రికెట్ పోటీలు నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులు క్రికెట్లో కప్పు గెలుచు కున్నారు. ఈ సందర్భంగా రెయిన్బో ప్రిన్సిపాల్ .వీరేశం విద్యార్థులకు కప్పు అందజేశారు. ఈ సందర్భంగా కప్పు గెలుచుకున్న కెప్టెన్ నితీష్, వైస్ కెప్టెన్ పోల. మణిదీప్ ను డైరెక్టర్ ఖాజా నవాజ్, ప్రిన్సిపాల్ వీరేశం విద్యార్థులను అభి నం దించారు. పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది , సిద్ధాంత్,చరణ్ తేజ, సిద్ధార్థ్ , సాయికిరణ్ , వరుణ్ , దిలీప్, రాకేష్ , అరవింద్, రాము ,ఉన్నారు.

## శివాలయంలో స్పటిక లింగానికి పూజలు



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** యాదాద్రి అనుబంధ ఆలయం శివాలయంలో శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వరుని ఆలయంలో సోమవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదాద్రి కొండ పై అనుబంధ దేవాలయం శివాలయంలో పర్వత వర్ధిని శ్రీ రామలింగేశ్వరుడు కి అర్చకులు రుద్రాభిషేకం, రుద్ర హోమం ప్రత్యేక పూజలు చేశారు, పార్వతీ దేవిని కొలుస్తూ శివాలయం ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలోని అర్చకులు కుంకుమార్చన జరిపారు..ఉదయం,శివునికి అభిషేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో, బిల్వ పత్రాలతో ,ప్రత్యేకంగా అలంకరించి, స్వామి వారిని ఆరాధించారు. వేద మంత్రోచ్చారణ చేతప్రత్యేక మంగళ హారతులతో స్వామి వారిని కొలిచారు.స్వామి వారిని భక్తులకు దర్శింప చేశారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికల పాత్ర కీలకమైనది



**మోత్కూర్, మేజర్ న్యూస్:** ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికల పాత్ర కీలకమైందని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. సోమవారం నేటి దినపత్రిక సూర్యనూతనసంవత్సర క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికి తీసి ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకురావడంలో పత్రికలు కీలకంగా వ్యవహరిస్తున్నాయని వివరించారు. వాస్తవాలతో వార్తలు వ్రాయడంలో సూర్య పేపర్ ముందుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పోలినేని స్వామి రాయుడు, మలిపెద్ది మల్లారెడ్డి, అర్థ ప్రతాప్ రెడ్డి, కళ్లెం నర్సయ్య,పసునూరి చంద్రారెడ్డి, పురుగుల నర్సింహా, పల్లపు సమ్మయ్య,లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

**రామన్నపేట,మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో యువ సర్పంచ్ కునూరు సాయికుమార్ గౌడ్, ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసినా అనంతరం ప్రభుత్వ పాఠశాలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగఫలం ఈ నాడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వతంత్రం అని ఈరోజు మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా ఆలోచన చేసి గొప్ప రాజ్యాంగం రచించి మనకు ఈరోజు ఈ హక్కులు కల్పించాడు అని అలాంటి మనం ఈ భారతదేశ సౌరభౌమత్వాన్ని, స్వేచ్ఛ స్వతంత్రాన్ని గౌరవిస్తూ రాబోయే పౌరులను ఈ దేశానికి నేటి బాలలే, రేపటి పౌరులు, అన్న నినాదంతో అందించాల్సిన అవసరం ఉన్నది అంటూ ఈ సందర్భంగా పలు అంశాలు విద్యార్థిని విద్యార్థులకు వివరించారు, అనంతరం గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాలలు నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు సర్పంచ్ బహుమతులు అందజేసి దాతగా నిలిచారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముసుకు వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ బైకా ని ,ఉమా మహేష్ యాదవ్, వార్డు సభ్యులు, గోగు ప్రమీల రమేష్, కనుకు



మల్లేశం, మేడి ఆంజనేయులు దేవి, నేరటిమాన సురేష్ యాదవ్,కడారి పావని పాపయ్య, గోగు సురేష్ యాదవ్, చిరగోనో శిల్పా నవీన్ యాదవ్, వనం అండాలు యాదగిరి, పంచాయతీ కార్యదర్శి అయ్యప్ప రెడ్డి,మహిళా సంఘం అధ్యక్షురాలు పబ్బు జ్యోతి, అంతటి దనమ్మ, వి బి కే భోగ సంధ్య, అంగన్వాడీ టీచర్, బత్తుల వసంత, ఆశా వర్కర్ జెల్లా పారిజాత, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, గ్రామ యువత గ్రామ పెద్దలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నేరడుగొమ్ము,మేజర్ న్యూస్ :**నేరడుగొమ్ము మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాలలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ యొక్క కార్యక్రమంలో నూతన పాలకవర్గం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పులికంటి సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి సత్ప్రవర్తన కలిగి ఉండాలని,పదవ తరగతి ఫలితాలలో ఎక్కువ మార్కులు సాధిస్తే ఆ విద్యార్థులకు 5000 నగదు ప్రోత్సాహం ఇస్తానని తెలిపారు.అదేవిధంగా యువనాయకులు ముక్కమల్ల శేఖర్ మాట్లాడుతూ మంచి మార్కులు సాధించిన వాళ్ళకు 5000 ఇస్తానని అన్నారు.గిరి యాదయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ కష్టపడి విద్యార్థులకు మంచి మార్కులు తేవాలని అన్నారు. ముఖ్యఅతిథిగా వచ్చిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్ విద్యార్థులని ఉద్దేశించి మాట్లాడుతూ మంచిగా చదివి పాఠశాలకు మంచి పేరు తేవాలని స్కూల్ లో ఎలాంటి ఇబ్బందులు ఉన్న నేను పరిష్కారం చేస్తానని అన్నారు.మొబైల్ అనే మహమ్మారిని వదిలి మీరు మీ భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని చెప్పారు. చదువును ఇష్టంతో చదవాలి కానీ కష్టంతో కాదు అని అన్నారు.మీరు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తే స్కూలుకు,తల్లిదండ్రులకు పేరు వస్తుందని తెలిపారు. తల్లిదండ్రులకు పిల్లలు ఆసరాగా ఉండాలని చెప్పారు.నేను కష్టపడి పైకి వచ్చిన వ్యక్తినని,చదివితే భవిష్యత్తు మారుతుందని చెప్పారు.అనంతరం బహుమతులను



విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు.ఒకేషనల్ విద్యార్థులకు ఇంటర్న్ షిప్ సర్టిఫిక ట్స్ అందజేసి వాళ్లను మెడల్స్ తో సత్కరించారు.ఈ యొక్క కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొర్ర శిరీష,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్,సర్పంచ్ పులికంటి సుధాకర్,ఉప సర్పంచ్ ఎలిజర్ల శ్రీను, వార్డు మెంబర్స్,మాజీ ఎంపీటీసీలు గిరి యాదయ్య గౌడ్,గడ్డం వెంకటయ్య యాదవ్, సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి,ముక్కమల్ల శ్రీను,కొత్త వెంకటయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువనాయకులు శేఖర్,పుల్లయ్య, ఎల్లయ్య, సైదయ్య, రాజేష్,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో వాటర్ ప్లాంట్ కోసం ఆర్థిక సహాయం అందజేత



**కోదాడ,మేజర్ న్యూస్:** కోదాడ మండల పరిధిలోని రెడ్ల కుంట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు చిత్తలూరి కోటేశ్వరరావు , పిచ్చయ్య లు పాల్గొని వారి తండ్రి రెడ్ల కుంట గ్రామ మాజీ సర్పంచ్ చిత్తలూరి వెంకయ్య జ్ఞాపకార్థం పాఠశాల లో వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు 40 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల నరేష్ కు అందజేశారు . ఇది విద్యార్థినీ, విద్యార్థుల త్రాగునీటికి చక్కగా ఉపయోగపడుతుందని గ్రామ పెద్దలు హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మల్లెల ప్రసాద్ , పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి, గ్రామ పెద్దలు గంగవరపు లక్ష్మణరావు, కునుకుంట్ల రవి పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శ్రవణ్ కుమార్ , రవిచందర్ , బాబు రవీందర్ రెడ్డి , జబ్బార్ బుల్లయ్య , వార్డ్ మెంబర్స్ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణ, అంకితభావంతో కృషి చేస్తే విజయం తప్పకుండా దరిచేరుతుందని యరగండ్ల పల్లి సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి 16 టీములు యరగండ్లపల్లిలో శ్రీ ముత్యాలమ్మ రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో వారం రోజుల నుంచి మర్రిగూడ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ సీజన్ -1 ను నిర్వహించారు. సోమవారం సాయంత్రం ఫైనల్ మ్యాచ్ ముగియడంతో సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ విజేతలకు నగదు తో పాటు ట్రోఫీలను అందజేశారు. ప్రథమ బహుమతి కింద యరగండ్లపల్లి టీమ్ కు రూ.25,000, ద్వితీయ బహుమతి మర్రిగూడ టీమ్ కు రూ. 15,000, నగదు తో పాటు ట్రోఫీలను ఆయన అందజేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల పెద్దలు ,నాయకులు ,వార్డ్ మెంబెర్స్ , ఆర్గనైజర్ లు , యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా 77 వ జెండా పండుగ



**తుర్కపల్లి, మేజర్ న్యూస్:** తుర్కపల్లి మండల కేంద్రం లోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయ తో పాటు అన్ని గ్రామాల్లో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జలజ కుమారి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సోమోల వెంకటేష్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ తక్కియోద్దీన్ , వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో శ్రీ ఉమా, ఎంఆర్సి కార్యాలయంలో ఎంఈఓ మంజూషా రాణి ,పశు వైద్యశాలలో డాక్టర్ రామచంద్రారెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రుచిరా రెడ్డి, విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏ ఈ బిక్షపతి, జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాపల్లి శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాలలో ఇన్చార్జి హెచ్ఎం రాధిక, వెలుగు కార్యాలయంలో ఏపీఎం రమణ ,ఎస్టి హాస్టల్లో వార్డెన్ స్వరాజ్యం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, బిజెపి పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, పడాల మెమోరియల్ హైస్కూల్లో కరస్పాండెన్స్ పడాల శ్రీనివాస్,అన్ని గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణమహోత్సవం

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**



భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయ 49 వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారము శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగ గా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో కళ్యాణ కర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు సీత సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భారత ఆంజనేయులు ,ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి ,సహాయ కార్యదర్శి గుర్రం కృష్ణ, కోశాధికారి ఇంజమూరి యాదగిరి, ధర్మకర్తలు చిక్క వెంకటేశం, వనం కృష్ణ ,జిట్ట చంద్రమౌళి, మెరుగు యతి నందం ,నక్క రామచంద్రం, ఆటిపాముల నాగేష్, బడుగు బాలమణి,గుండు జయలక్ష్మి, దునుక పద్మావతి, పొట్ట బత్తిని శిరీష, మరియు దేవాలయ ప్రధాన అర్చకుడు దోర్నాల కృష్ణ పంతులు, అర్చక సలహాదారులు రుద్ర పాండురంగ శాస్త్రి తదితరులు ఉన్నారు.

## నష్టపోయిన దుకాణదారులకు షాపులు ఇప్పిస్తే పోటీ నుంచి తప్పుకుంటా



**యాదగిరిగుట్ట మేజర్ న్యూస్:** వైకుంఠద్వారం నుంచి వైశ్య సత్రం వరకు గల రోడ్డు విస్తరణ బాధితులకు ప్రత్యామ్నాయ ఉపాధి కింద 41 షాపులు ఎమ్మెల్యే బీర్ల ఆయిలయ్య మున్సిపల్ ఎన్నికల సందర్భంగా. చేస్తున్న ఓట్ల రాజకీయం మాత్రమే అని పదవ వార్డు టీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఆవుల మమత సాయి యాదవ్ అన్నారు. సోమవారం ఆయన 10వ వార్డులో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అయ్యిందని అన్నారు. ఇంతవరకు ఎందుకు పట్టించకోలేదు? చిత్తశుద్ధి ఉంటే తక్షణమే దకాణాల కేటాయింపు. జీవోను విడుదల చేయాలి.హోదా కోసం రాజకీయలలోకి రాలేదు. ఒక మున్సిపల్ కౌన్సిలర్ 10వ వార్డులో ఐదేళ్ల పదవి కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశాను. పదవ వార్డులో చేయాల్సిన పనులు ఇంకా మిగిలి ఉన్నాయి. అందుకే పోటీలో ఉన్నాను. కాంగ్రెస్ పాలనలో హామీలే తప్పా వాటి అమలుపై శ్రద్ధలేదు. షాపుల కేటాయింపు రాజకీయంకాకుంటే మంజూరు హామీ జీవో విడుదల చేస్తే ఎన్నికల పోటీ నుంచి తప్పుకునేందుకు సిద్ధమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గంగసాని నవీన్, 10 వ వార్డు నాయకులు కొమురయ్య, రామావత్ చంద్ర నాయక్, అజయ్, నవీన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**చివ్వెంల,మేజర్ న్యూస్:** చివ్వెంల మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర వేడుకలను జరుపుకున్నారు.మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చంద్రశేఖర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులు, విధుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సూచించారు.చివ్వెంల పోలీస్ స్టేషన్?లో ఎస్ఐ మహేశ్వర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, ప్రజల రక్షణే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆయన తెలిపారు.మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.అలాగే మండలంలోని



గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు తమ తమ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి, ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు అంకితభావంతో పనిచేస్తామని సర్పంచులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని విజయవంతం చేశారు.

# బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను ఆశీర్వదించాలి

## మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ మునిసిపాలిటీ పరిధిలో 12వ వార్డులో ఆదివారంబీఆర్ఎస్ పార్టీ సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ పట్టణాన్ని తన హయాంలో ఏ విధంగా అభివృద్ధి చేశానో మీ అందరికీ తెలిసిందేనని దాదాపు 8 వార్డుల నుండి ప్రమాదకరంగా ఉన్నటువంటి 33 కెవి విద్యుత్ లైన్ ను ఇంతకుముందు అధికారంలో ఉన్న ఏ ఒక్కరు కూడా దానిని తొలగించడానికి ముందుకు రాలేదు, అస్సలు పట్టించుకోలేదు అన్నారు.ఈ విద్యుత్ లైన్ వలన అనేకమంది ప్రమాదాలకు గురై ప్రాణాలు పోగొట్టుకున్నారు. నేను శాసనసభ్యుడిగా గెలిచిన తర్వాత అధికారులతో మాట్లాడి ఆ 33 కెవి విద్యుత్తు లైను తొలగించి ఆ తీగల కింద ఉన్న ఎనిమిది వార్డుల ప్రజలను కాపాడటం జరిగింది. అంతేకాకుండా పట్టణ పరిశుభ్రత విషయంలో, అభివృద్ధి విషయంలో, అనేకమైన మార్పులు తెచ్చి అభివృద్ధిని మీ కంటి ముందే ఉంచడం జరిగింది. ఇప్పుడు కూడా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన



అభ్యర్థులను గెలిపించి ఈ వార్డులో గులాబీ జెండా ఎగరవేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచి పైడిమర్రి సత్యబాబు, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, సంగిశెట్టి గోపాల్ సంపేట ఉపేందర్ గౌడ్, కర్ల సుందర్ బాబు, 12వ వార్డు ఇన్చార్జి గొర్రె రాజేష్, ఎండి ఇమ్రాన్, చలిగంటి వెంకట్, కాసాని మల్లయ్య గౌడ్, జానీ ఆర్ట్స్, చీమ శ్రీను, చీమ నరేష్, మెట్టెల నరేష్, చింతల లింగయ్య, పల్లపు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం

**పాలకీడు, మేజర్ న్యూస్:** పాలకీడు మండల కేంద్రంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగం నిర్మాణ 77 వసంతాల గణతంత్ర వేడుకలు ఘనంగా అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.



పాలకీడు తహసీల్దార్ జండా ఆవిష్కరణ చేసి డా" బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాణంలో చేసిన కృషిని కొనియాడారు తాసిల్దార్ కమలాకర్ మాట్లాడుతూ నేటితో రాజ్యాంగం అమల్లోకి వచ్చి 77 సంవత్సరాలు పూర్తయిందన్నారు. గణ తంత్ర దినోత్సవ విశిష్టత ను గ్రామ ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాలకీడు సర్పంచి పల్లి సుజాత, వైస్ సర్పంచ్ మేకల లక్ష్మి, తాసిల్దార్ కమ లాకర్, స్థానిక ఎస్సై కోటేష్, ఎంఈఓ ఇంజమూరి కాటయ్య, అగ్రికల్చర్ ఏవో కళ్యాణ్ చక్రవర్తి, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు బైరెడ్డి రాఘవరెడ్డి,మాతంగి ఏసురత్నం, మాతంగి జానయ్య ,పాక భాస్కర్,పాక ఉత్తం, నూనె హను మంతరావు, సోమయ్య, నాగరాజు, చంటి, రాకేష్, పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం

మోత్కూర్, మేజర్ న్యూస్: మోత్కూరు మున్సిపల్ కేంద్రంతోపాటు, మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం గణతంత్ర దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. వివిధ విద్యాసంస్థలు, రాజకీయ పార్టీలు, కార్యాలయాలు,



స్వచ్ఛంద సంస్థలు, కుల సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేసి, స్వీట్లు పంపిణీ చేశారు. సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థులు వివిధ వేషధారణలతో పట్టణంలో నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.

## గణతంత్ర దినోత్సవం వేడుకల్లో బీర్ల అయిలయ్య



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఆతర్వాత యాదగిరిగుట్ట బస్ స్టాండ్ వద్ద ఆటో యూనియన్ వద్ద జాతీయ జెండ ఎగురవేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య లి 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య, మాటా ల్డుతూ.ప్రపంచంలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ గారి నాయకత్వంలో 2సంవత్సరలా 11 నెలల 18రోజుల మేధోమధనం తర్వాత ప్రతి పౌరుడికి హక్కులతో పాటు విధులను గుర్తింపు పవిత్రగ్రంధం అమల్లోకి వచ్చిన సందర్భంగా దేశ ప్రజలకు రాష్ట్ర ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.భారత రాజ్యాంగం దేశ సమగ్రతకు, ప్రజాస్వామ్యానికి పునాది అని పేర్కొన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులతో పాటు ప్రతి పౌరుడు తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పాలన సాగిస్తోందని తెలిపారు.ఆలేరు నియోజకవర్గంలో విద్య, వైద్యం, సాగునీరు, రహదారులు, తాగునీరు వంటి రంగాల్లో గణనీయమైన అభివృద్ధి జరుగుతోందని, ప్రజల సహకారంతో మరింత ముందుకు తీసుకెళ్తామని బీర్ల అయిలయ్య అన్నారు. దేశ స్వాతంత్ర్యానికి,రాజ్యాంగ నిర్మాణానికి తమ ప్రాణాలను అర్పించిన మహనీయులను స్మరించుకోవడం గణతంత్ర దినోత్సవం యొక్క అసలైన ఆత్మ అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కోర్టులో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కోదాడ, మేజర్ న్యూస్:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం కోదాడ కోర్టులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె భవ్య జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జీలు ఉమర్, జకీయా సుల్తానా,బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ రెడ్డి, కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, పాల్గొన్నారు.

## తిమ్మారెడ్డిగూడెంలో గ్రామ మహాలక్ష్మి పథకం అమలు

### చిన్నారి పేరున రూ. 5000 వేలు డిపాజిట్



**మిర్యాలగూడ(వేములపల్లి), మేజర్ న్యూస్:** ఎన్నికల సందర్భంగా నాయకులు ఇచ్చిన మాటలు నీటి మూటలు అవుతున్న నేటి రోజులలో ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి మాట తప్పకుండా మడమ తిప్పకుండా మండలంలోని తిమ్మిరెడ్డిగూడెంగ్రామపంచాయతీ ఎన్నికల అనంతరం చిర్ర కళ్యాణి- కిరణ్ దంప తులకు మొదటిసారికూతురు పుట్టడం జరిగింది.గ్రామ పంచాయతీ సర్పంచ్ దేశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గ్రామపంచాయతీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం మహాలక్ష్మి పథకం అమలులో భాగంగా సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా చిన్నారి పేరు మీద 5000 రూపాయల ను ఫిక్స్ డిపాజిట్ చేసి బాండ్ పేపర్ ను తల్లిదండ్రులకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ పుట్టల వినోద్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సామ్రాజ్యం,పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**దేవరకొండ, మేజర్ న్యూస్:** దేవరకొండ నియోజకవర్గంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ జాతీయ పథకాన్ని అధికారికంగా ఆవిష్కరించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, రాజ్యంగా నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ కి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ...గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీయునిలో దేశభక్తి, బాధ్యత భావనను మరింత బలపరిచే గొప్ప పర్వదినమని పేర్కొన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ, విధులను నిబద్ధతతో నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాస్వామ్య విలువలు, సామాజిక సమానత్వం, న్యాయం, అభివృద్ధి లక్ష్యాలను మరింత విస్తృతంగా ప్రజల వరకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. దేశ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సు కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని ఆయన అభిప్రాయపడ్డారు.తీఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణా రెడ్డి , వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



**మునగాల,మేజర్ న్యూస్:** మునగాలమండలం రేపాల గ్రామంలోనిప్రాథమిక పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా, రేపాల వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్, షూస్, టై బెల్ట్ రేపాల వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు పొనుగోటి కోటయ్యచేతుల మీదు గా ట్రస్ట్ సభ్యులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మొగిలి చర్ల సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ రేపాల వెల్ఫేర్ ట్రస్ట్ కు ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తానని, రానున్న రోజుల్లో గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించా లని ఆయన అన్నారు. పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు పొనుగోటి కోటయ్య, మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కు గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేయడం జరిగిం దని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను ప్రోత్సహించేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లో ప్రజలు కూడా ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో అమ్మ ఆదర్శ ప్రాథమిక పాఠశాల అధ్యక్షురాలు గొట్టపర్తి రమణ, గ్రామపంచాయతీ కార్యదర్శి బ్రహ్మారెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ తుమ్మ సతీష్, , ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి రావులపెంట వెంకటేశ్వర్లు,కోశాధికారి వెంపటి వెంకటరమ ణ,పలువురు వార్డు మెంబర్లు, పాల్గొన్నారు.

## ఊరూరా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..



**నూతనకల్, మేజర్ న్యూస్:** గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, వాణిజ్య,పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జాతీయ జెండాని ఆవిష్కరించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సునీత, పోలీస్ స్టేషన్ లో ఎస్సై నాగరాజు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని డాక్టర్ ఆశ్రిత రెడ్డి, మండల సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం వెంకటరెడ్డి, పశువైద్యశాలలో డాక్టర్ రవికుమార్, విద్యుత్ ఉప కేంద్రంలో ఏఈ ప్రణయ్ కుమార్, ఎమ్మార్సీ భవనంలో మండల విద్యాధికారి రాములు నాయక్, నాగార్జున ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్, రైతు వేదికలలో విస్తరణ అధికారులు బుసిగంపల జానయ్య,సాయి ప్రసాద్,మౌనిక, భవ్య,సంక్షేమ వసతి గృహాలలో అధికారులు సుల్తాన్ అంజయ్య, లింగరాజు, జ్యోతి, లయన్స్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షుడు బందు కృష్ణయ్య,పెన్షన్ల సంఘ కార్యాలయంలో అధ్యక్షుడు బాషానపల్లి మల్లయ్య, తెలంగాణ గ్రామీణ వైద్యుల సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు డాక్టర్ ఎస్ కే నాగుల్ మీరా, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, రెడ్డి సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు చిదుముళ్ళ గంగారెడ్డి, గ్రామపంచాయతీ కార్యాలయాలలో సర్పంచులు, పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు,జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హనుమంత రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర సమరయోధులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర పోరాట చరిత్రను కొనియాడుతూ అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ డిఇ సత్య రావు, శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాండ్ల అన్నపూర్ణ, మాజీ కౌన్సిలర్లు,ఆయా వార్డుల అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** గరిడేపల్లి సర్వారం గ్రామంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చింతకాయల వినోద నాగేశ్వరావు జాతీయ జెండాను ఆవిష్క రించి వందన సమర్పణ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగ విలువలు ప్రతి పౌరుడికి మార్గదర్శకమని, దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకొని, సమానత్వంసామాజిక న్యాయం,భ్రాతృత్వం వంటి సూత్రాలను పాటించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందుల పద్మ నాగిరెడ్డి , గ్రామపంచాయతీ కార్యదర్శి కొత్తపల్లి నాగ రాజు, మాజీ సర్పంచ్ కర్నాటి నాగిరెడ్డి, వార్డ్ మెంబర్స్, అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్ మాతంగి స్వామి దాసు,అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, పొదుపు సంఘాల లీడర్స్ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కనగల్,మేజర్ న్యూస్:** మండలంలోని 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవా రం ఘనంగా నిర్వహిం చారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ పద్మ జెండా ఆవిష్కరించారు. అనంతరం భారత రాజ్యాంగం గురించి వివరించారు. ఆయా శాఖల వారీగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వేద రక్షిత, కనగల్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ రామయ్య, వెలుగు ఆఫీస్ లో మహేశ్వరయ్య, పిఎసిఎస్ కార్యాలయంలో వంగాల సాధారణ రెడ్డి , వ్యవసాయ కార్యాలయంలో ఏవో అమరేందర్ గౌడ్, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నర్సింగ్ మురళీధర్ గౌడు పశు వైద్య కార్యాలయంలో డాక్టర్ బాబు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రామకృష్ణ, కనగల్ హైస్కూల్లో ప్రధానోపాధ్యా యురాలు , ఎంఈఓ కార్యాలయంలో రఫీ, హాయ్ అంగన్వాడి కార్యాలయాలు అంగన్వాడి టీచర్లు, జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు, అనంతరం హైస్కూల్లో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి నర్సింగ్ మురళీధర్ గౌడ్ బహుమతులు ప్రధానం చేశారు.

## మజ్జిగ ప్యాకెట్లు భక్తులు పంపిణీ



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** నార్కట్‌పల్లి మండలం చెరువుగట్టు గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ సోమవారం ఉదయం సందర్భంగా సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు ఎండకి చల్లటిలసి ప్యాకెట్లు కంపెనీ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం భక్తులకు జరిగింది. ఈ కార్యక్రమంలో ఏసీ ప్రభాకర్, ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, చెరువుగట్టు గ్రామ సర్పంచ్ నేతగాని కృష్ణయ్య, దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ వారాల రమేష్, మాజీ దేవస్థానం చైర్మన్ రేగట్టే రాజశేఖర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి, దేవస్థాన డైరెక్టర్ ప్రజ్ఞాపురం సత్యనారాయణ, హెరిటేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెరటుపల్లి అనసూయకు సంతాపం తెలిపిన చెరుపల్లి



**చిట్యాల, మేజర్ న్యూస్:** రైస్ మిల్లు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తెరటుపల్లి హన్మంతు తల్లి అనసూయ మృతిపట్ల సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు తీవ్ర సంతాపం తెలిపారు.ఆయన సోమవారం నాడు హన్మంతు ను పరామర్శించారు.అనసూయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మాజీ జడ్ పి టి సి మెంబర్ పామను గుళ్ళ అచ్చాలు, మండల నాయకులు శీలా రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



**నార్కెట్‌పల్లి, మేజర్ న్యూస్:** నల్లగొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, నార్కట్ పల్లి మండలం, ఏ.పి. లింగోటం గ్రామంలో హైస్కూలు దగ్గర తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం గ్రామ శాఖ సమావేశం సోమవారంనిర్వహించి నారు. ముఖ్య అతిథులుగా నల్లగొండ జిల్లా కన్వీనర్ రాధారపు భిక్షపతి, నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి నిమ్మనగోటి వెంకన్న, నార్కట్ పల్లి మండల శాఖ అధ్యక్షులు మిడిదొడ్డి రాజు, ప్రధాన కార్యదర్శి మాసంపల్లి సైదులు హాజరైనారు. వారి సమక్షంలో గ్రామ శాఖ ఎన్నికలు జరిగినాయి.అధ్యక్షులుగా ఓరుగంటి సైదులు, ఉపాధ్యక్షులుగా ఓరుగంటిచిన్న సైదులు, ఓరుగంటి శివ, ప్రధాన కార్యదర్శిగా ఓరుగంటి మహేష్, గౌరవ అధ్యక్షులుగా ఓరుగంటి రాములు, కోశాధికారిగా ఏరుకొండ వేణు, సహాయ కార్యదర్శులుగా ఓరుగంటి చిన్న శివ, ఓరుగంటి గణేష్ సలహాదారులుగా ఓరుగంటి సత్తయ్య, ఓరుగంటి శంకరయ్య, బొడ్డుపల్లి యాదయ్య, గౌరవ సలహాదారులుగా ఓరుగంటి పెద్ద సైదులు ఎన్నికయ్యారు. తదుపరి గ్రామం నుండి ఇద్దరు కుమ్మర్లు వార్డు మెంబర్లు గా ఎన్నికైన ఏడుకొండల వేణు, ఓరుగంటి శివ కు, జిల్లా కమిటీ సన్మానం చేసినారు.

## గ్రామ పంచాయతీ కార్యాలయం ఆధునీకరణ



**మునుగోడు,మేజర్ న్యూస్:** గ్రామస్తులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని ఆధునీకరించాం అని పులిపల్పుల సర్పంచ్ కంభంపాటి జ్యోతి వెంకటేశ్వర్లు అన్నారు.సోమవారం మండలంలోని పులిపలుపుల గ్రామంలో 77 వ గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని ప్రారంభించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ఇంతకు ముందు గ్రామ పంచాయితీ కార్యాలయం పాత గోడలుశిథిలావస్థకు చేరుకోవడంతో పరిస్థితిని గుర్తించి కార్యాలయానికి పునర్నిర్మాణం (రికన్?స్ట్రక్షన్) చేయించి, పాత గోడలను తొలగించి ఆధునిక సదుపాయాలతో కార్యాలయాన్ని సుందరీకరించామని తెలిపారు. ఉద్యోగులు, గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులనుగమనించి నూతన బాత్రూమ్?లను నిర్మించా మన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పందుల అంజయ్య,వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోనీ నరసింహ గౌడ్,గ్రామ పంచాయతీ కార్యదర్శి చిత్రం రమేష్, సీపీఐ నాయకులు బోల్గురి నరసింహపాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బులియన్ మర్చంట్ అసోసియేషన్ కార్యాలయంలో మట్టయ్య చారి కుటుంబానికి ఒక లక్ష 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు అంతటి విజయకుమార్ అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.అతని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. అంతకుముందు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ మన్నే సింహాద్రి, కోశాధికారి బుర్లే మధుసూదన్, గుణగంటి రాములు, అంతటి రాములు, జిల్లేపల్లి శ్రీనివాస్, అంతటి జానీ, వెన్న నరేష్ రెడ్డి, అంతటి కృష్ణ, కక్కిరేణి శేఖర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి నా సహకారం అందిస్తాం

**మునుగోడు,మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి గ్రామ పంచాయతీ తరఫున పూర్తి సహాయ సహకా రాలు అందిస్తానని కిష్టాపురం సర్పంచ్ మాలుగు శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని కిష్టాపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులచే దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసి ,మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ భవిష్యత్తులో దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ వార్డు సభ్యులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే నిర్ణయాలను వ్యతిరేకించాలి

## ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

**చింతపల్లి మేజర్ న్యూస్:**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను దేవరకొండ ఎమ్మెల్యేనేనావత్ బాలునాయక్ ఖండించారు. చింతపల్లి గ్రామసభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... దేశంలోని పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపాధి కల్పిస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊపిరి పోస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తోందని తీవ్రంగా విమర్శించారు. పథకం పేరును మార్చే ప్రయత్నాలు చేయడం ద్వారా మహాత్మా గాంధీ గారి ఆశయాలను, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను అవమానపరుస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నిధులలో కోతలు విధించడం, పని దినాలను తగ్గించడం, కార్మికులకు సమయానికి వేతనాలు చెల్లించకపోవడం వంటి చర్యల ద్వారా ఈ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఎమ్మెల్యే ఆరోపించారు. ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం పెరుగుతూ, పేద ప్రజల జీవనోపాధి ప్రమాదంలో పడుతోందని ఆయన తెలిపారు.ఁహాత్మా గాంధీపేరుతో నడుస్తున్న పథకాన్ని బలహీనపరచడం దేశానికి




చేసిన ద్రోహమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలను అడ్డుకోవడంలో, మహిళలు, దళితులు, గిరిజనులకు ఉపాధి కల్పించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తోందని ఆయన గుర్తుచేశారు.ఈ పథకాన్ని కాపాడుకోవడం కోసం ప్రజలంతా ఏకమై ఉద్యమించాలని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటాలు చేయాలని ఎమ్మెల్యే నేనావత్. బాలునాయక్ పిలుపునిచ్చారు. ప్రజల హక్కులను కాపాడే వరకు తాము పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాసారపు. శ్వేతా శ్రీనివాస్ , ఎంపీడీవో సుజాత , వార్డు నెంబర్లు ,పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**చింతపల్లి,మేజర్ న్యూస్:** చింతపల్లి మండలం వ్యాప్తంగా 36 గ్రామ పంచాయతీలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో సర్పంచులు జెండా



ఆవిష్కరణ చేశారు. మండల వ్యాప్తంగా ప్రభు త్వ, ప్రైవేట్ కార్యాలయాలలో స్కూళ్లలో, విద్యాలయాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.చింతపల్లి తహసిల్దార్ ఆఫీస్ లో తహిసిల్దార్ విజయలక్ష్మి, ,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సుజాత, చింతపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై ముత్యాల .రామ్మూర్తి, ప్రభుత్వ దావకానాలో డాక్టర్ శ్రీదేవి, విద్యుత్ శాఖ కార్యాలయంలో, ఐసిడిఎస్ కార్యాలయంలో, బీసీ హాస్టల్లో, మోడల్ స్కూల్, కస్తూర్బా స్కూల్లో, అగ్రికల్చర్ కార్యాలయంలో, పి ఎ సి ఎస్ కార్యాలయంలో, రైతు వేదికలలో అలుకా జయంత్ రెడ్డి కాలేజ్, చింత పల్లి సాయిబాబా మందిరంలో, చింతపల్లి ఎక్స్ రోడ్డు గాంధీ విగ్రహం వద్ద ఆర్య వైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు., భాజాప కార్యాలయం వద్ద ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించారు. అదేవిధంగా గోడకొండ్ల ,మాల్ వెంకటేశ్వర నగర్ లో . గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. గోడకొండ్ల గ్రామపంచాయతీలో సర్పంచ్ కాశగోని.వెంకటయ్య పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు.అదేవిధంగా మాల్ వెంకటేశ్వర్ నగర్ వ్యవసాయ మార్కె ట్ కార్యాలయంలో చైర్మన్ అలివేలు సంజీవరెడ్డి, విటి నగర్ ప్రభుత్వ దావకాన డాక్టర్ వంశీకృష్ణ, జడ్పిహెచ్ఎస్ హెడ్మాస్టర్,, ఎల్ఐసి ఆఫీసులో మేనేజర్ శివకృష్ణ , స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో , పద్మశాలి సంఘం ఆధ్వ ర్యం లో , లౌక్య హాస్పిటల్ ప్రాంగణంలో డాక్టర్ రాజేష్ , అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ,చింతపల్లి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యంలో సర్పంచ్ కాసారపు. శ్వేతా. శ్రీనివాస్ జండా ఆవిష్కరణ చేశారు..నల్ల. సుమిత రఘుమారెడ్డి (మల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్) హాజరై గ్రామ పంచాయతీ కార్యాలయం నందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ వేడుకల్లో పంచాయతీ సెక్రెటరీ , వార్డు మెంబర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల. వెంకటయ్య గౌడ్, రైతులు, విద్యార్థులు, యువకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. సాగర్ హైవే మాల్ వెంకటేశ్వర్ నగర్ లోని లైఫ్ స్టార్ హాస్పిటల్ లో డైరెక్టర్ వినోద్ జెండావిష్కరణ చేశారు.

## ఉత్తమ లైన్మెన్ గా బాల నరసింహ

**బీబీనగర్,మేజర్ న్యూస్:** ఉత్తమ లైన్మెన్ గా బీబీ నగర్ టౌన్ లైన్మెన్ ర్యాకల బాలనరసింహ ఎంపికైనారు. సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా యాదా



ద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖలో ఎనలేని సేవలు అందించిన తనను గుర్తించి ఉత్తమ అవార్డు అందజేయడం ఎంతో సంతో షంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అక్షాంశ యాదవ్,ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** గుర్రంపోడ్ మండలం పిట్టల గూడెం గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ సర్పంచ్ సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ



సంద ర్భంగా, స్వతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. వేడుకల్లో భాగంగా, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జాతీయ గీతం ఆలపిం చారు. గ్రామ ప్రజలకు స్వీట్లు పంచారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మార పాక అంబేద్కర్, మండలఉపాధ్యక్షుడు మారెడ్డి యాదగిరిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మారెడ్డి యోగిధర్ రెడ్డి, బొల్లం సత్యనారాయణ, కట్ట నర్సిం హ, వనం లతీఫ్, పులకరం యాదగిరి, పులకరం సత్యనారాయణ, కట్టా మనోహర్, బండారు మల్లయ్య, బండారు సతీష్, పోలె రవీంధర్, పోలె దుర్గా ప్రసాద్, పాలడుగు పవన్ కుమార్, మరపాక ధీరజ్, పాల్వాయి జలంధర్ రెడ్డి, మారెడ్డి లక్ష్మా రెడ్డి, కొప్పోజు శంకరాచార్య, బొల్లం నర్సింహ, పాలడుగు సైదమ్మ శేఖర్, బొల్లం కృష్ణ, మారెడ్డి వేణు కుమార్ రెడ్డి, సూదిని నర్సింహా రెడ్డి, సుదిని శేఖర్ రెడ్డి, పాల్వాయి శ్రీనివాస్ రెడ్డి, వందనపు పాండు, పోల్ నారాయణ, నలగంటి కృష్ణయ్య, పసు సత్యనారాయ, మారెడ్డి శేఖర్ రెడ్డి, పోలె లాలయ్య, బొంగరాల ప్రవీణ్ విజయ్, సుధాకర్ పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

**నేరేడుచర్ల మేజర్ న్యూస్:** నేరేడుచర్ల మండల వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవవేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. తహసీల్దార్



కార్యాలయంలో ఎమ్మార్వో సైదులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్ లో: ఎస్సై రవీందర్ నాయక్, ఎంపీడీఓ కార్యాలయంలో: ఎంపీడీవో సోము సుందర్ రెడ్డి,మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ చెన్న బోయిన నాగరాజు,మండల వ్యవసాయ కార్యాలయంలో:: మార్కెట్ కమిటీ సెక్రటరీ అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు

**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:**మండల పరిధిలోని పలు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో, స్థానిక తాసిల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయా



గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచులు, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కవిత, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సుమంత్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. తాసిల్దార్ కార్యాలయంలో పలువురు విద్యార్థులకు తాసిల్దార్ కవిత నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిటి నాగేందర్, ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్, మేళ్లచెర్వు ముక్కంటి, వివిధ శాఖల అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థోపెడిక్ ఆరోగ్య శిబిరంలో ఉచిత వైద్యపరీక్షలు

**హుజూర్‌నగర్ రూరల్, మేజర్ న్యూస్:**గాంధీ హాస్పిటల్, మెడికవర్ హాస్పిటల్ సికింద్రాబాద్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత ఆర్థోపెడిక్ ఆరోగ్య శిబిరం సోమవారం విజయవంతంగా ముగిసింది. కార్యక్రమా



నికి ముఖ్యఅతిథిగా హాజరైన C.I చరమందరాజు ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరాన్ని ప్రారం భించారు.శిబిరంలో మెడికవర్ హాస్పిటల్‌కు చెందిన సీనియర్ ఆర్థోపెడిక్ వైద్యుడు డా. సతీష్ కుమార్ నేతృత్వంలో ఆర్థోపెడిక్ వైద్య బృందం పాల్గొని మో కాలి నొప్పులు, వెన్నునొప్పి, కీళ్ల నొప్పులు, ఆస్టియోఆర్థ్రైటిస్, గాయాలు తదితర సమస్యలకు సంబంధించి సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించింది. అనేక మంది రోగులలో ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి,అవసరమైన చికిత్సలు ,జీవనశైలి మార్పులపై సూచనలు అందజేశారు.ఈ సందర్భంగా డా.సతీష్ కుమార్ మాట్లాడుతూ ఎముకలు, కీళ్ల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా దీర్ఘ కాలిక నొప్పులు,శస్త్రచికిత్స అవసరాన్ని గణనీయంగా తగ్గించవచ్చు అని తెలిపారు.ఉచిత ఆర్థోపెడిక్ శిబిరంలో ప్రజలకు మెడికవర్ హాస్పిటల్ వారి ఫ్యామిలీ కార్డులను ఉచితంగా C.I చరమందరాజు చేతుల మీదుగా పంపి ణీ చేశారు.భవిష్యత్తులో కూడా ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఇలాంటి ఆర్థోపెడిక్ అవుట్‌రీచ్ కార్యక్రమాలను సంయుక్తంగా కొనసాగిస్తామని హాస్పిటల్ ప్రతినిధులు తెలిపారు.కార్యక్రమంలో S.I మోహన్ బాబు , గాంధీ హాస్పిటల్ మేనేజర్ వల్లపు దాసుకృష్ణ,హాస్పిటల్ వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మునగాల, మేజర్ న్యూస్:** గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలోమండల పార్టీ అధ్యక్షులు మైలారిశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం జాతీయ జెండా ఎగురవేసికార్యక్రమాన్ని ఘనం



గా నిర్వహించారు, అధ్యక్షుడు మాట్లాడుతూ 77సంవత్సరాల గణతంత్ర భారత దేశం ఆర్థికంగా ప్రపంచంలో నాలుగుస్థాయికి ఎదిగింది, రక్షణ పరంగా కూడా ప్రపంచంలో బలమైన శక్తిగా భారతదేశం ఎదిగింది అన్నారు, ప్రపంచంలో అనేక దేశాలు ఆర్థికంగా రాజకీయంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంలో భారతదేశం ఒక్కటే ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి పరంగా అన్ని రంగాల్లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం దిగ్విజయంగా ముందుకు సాగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు రణ బోతు శ్రీనివాస్ రెడ్డి, పనస రమేష్, రెడ్డిపల్లి సైదులు,ఉపాధ్యక్షులు చిలకమర్రి గోవిందా చారి కపిల్ రెడ్డి, బేతం వీరబోయిన వినోద్,భూక్యకపిల్ అంజి,బాదే పాశం పవన్ కుమార్, దాసరి పవన్ తంగేళ్ల రాజేష్ దొంగరి సత్యం, అజయ్ కుమార్ సంతకోటి వీరయ్య, తొగర్ లక్ష్మయ్య వీరబాబు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఘన సన్మానం

**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని కొంపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు, ఇటీవల వివిధ స్థాయిలలో ఉత్తమ ప్రతిభ చాటారు. సోమవారం



గణతంత్ర దినోత్సవం వేడుకలను పురస్క రించుకొని వెదిరె పూలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో విద్యా ర్థు లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందిస్తున్న ఆశా స్కాలర్షిప్ కు ఎంపికైన లక్ష్మీ ప్రసన్న, యామినీ,సరస్వతి లను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు.అదే విధంగా బాల చెలిమి పిల్లల వికాస సంస్థ నిర్వహించిన జాతీయస్థాయి బాలల కథల పోటీలో చిలుక పెంపకం అనే కథనాన్ని రాసి జాతీయ కథల పోటీకి ఎంపికైన దాం శ్రీవల్లికి రూ.5000/- చిత్రలేఖనంలో ప్రతిభను ప్రదర్శించినపి. నిఖిల్ కు రూ.5000/-రూపాయల నగదును అందజేసి విద్యార్థులను ప్రోత్సహించారు. భవిష్యత్తులో నిఖిల్ చిత్రలేఖన విషయంలో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు పాల్గొంటే దానికి కావలసిన ఆర్థిక పరమైన ఖర్చులకు, చిత్రలేఖనంకు కావలసిన మెటీరియల్ ను వెదిరె పూలమ్మ ఫౌండేషన్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి సర్పంచ్ జీడిమడ్ల నిర్మలదశరథ ,ఉప సర్పంచ్ వెదిరే విజేందర్ రెడ్డి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మొగుదాల శ్యామల , పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ వెంకటనారాయణ పాల్గొన్నారు.

# అభాగ్యుల కంటనీరు తుడిచిన మర్రిగూడ తాసిల్దార్..!

**మర్రిగూడ ,మేజర్ న్యూస్:** ఒకపక్క ప్రభుత్వ బాధ్యతలను నిర్వర్తిస్తూ అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి ఆర్థిక సాయం చేస్తున్నారు మర్రిగూడ తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు. తాసిల్దార్ అధికారం అనేది కేవలం ఆదేశాలు జారీ చేయడానికే కాదు, అవసరంలో ఉన్నవారికి అండగా నిలబడటానికీ అని నిరూపిస్తున్నారు. మండలంలో ఉన్న పలు అభాగ్యుల సమస్యలు తెలుసుకొని తన మిత్రబృందంతో సహాయం చేయడానికి ముందుకొచ్చారు తాసిల్దార్ శ్రీనివాసులు. ప్రభుత్వ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ, మరోవైపు అత్యవసర పరిస్థితుల్లో ఉన్న పేదలు, నిరుపేదలకు ఆర్థికసాయం చేస్తూ ఆయన మానవత్వానికి చిరునామాగా నిలుస్తున్నారు. మండల వ్యాప్తంగా 20 కుటుంబాలకు అత్యవసర పరిస్థితి తెలుసుకొని 2,80,000 రూపాయలను 77వగణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసిన అనంతరం రెపరెపలాడుతున్న మువ్వనల జెండా ప్రాంగణంలోవారికి అందజేశారు. ప్రజలసమస్యలను నేరుగా వింటూ, సాధ్యమైనంత త్వరగా పరిష్కార మార్గాలు చూపడం మాత్రమే కాకుండా, అవసరమైతే తన వంతు సాయాన్ని కూడా అందించడం ఆయన ప్రత్యేకత. “ఇది నా బాధ్యత కాదు” అనే భావనకు తావు ఇవ్వకుండా, “ఇది నా మానవత్వం” అన్న దృక్పథంతో ముందుకు సాగడం ఆయనను ప్రత్యేకంగా నిలబెడుతోంది. కడు కష్టాలను





ఎదుర్కొని ఈ స్థాయికి వచ్చానని వీరికి సేవ చేయడం నాకు సంతృప్తినిస్తోందని తాసిల్దార్ వెల్లడించారు. ప్రజాసేవ అంటే పథకాలు అమలు చేయడమే కాదు, ప్రజల గుండెల్లో నమ్మకాన్ని నింపడమని మర్రిగూడ తాసిల్దార్ తన పనితీరుతో చాటిచెబుతున్నారు. సొసైటీ పై రెస్పాన్సిబిలిటీ ఉన్న అధికారులను మనం అరుదు గా చూస్తుంటాం వారిలో ప్రథమ స్థానంలో తాసిల్దార్ శ్రీనివాసులు ఉన్నాడని చెప్పడం అతిశయోక్తి కాదు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ సర్పంచ్ వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్, ఉప సర్పంచ్ మహేశ్వరం రమేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పాండురంగారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీను నాయక్, మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, శంకర్ యాదవ్, కొడుకులపల్లి యాదయ్య, ఉన్నారు.

## అట్టహాసంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..!

**మర్రిగూడ ,మేజర్ న్యూస్:** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా మువ్వన్నెల జెండానుఎగరవేశారు. రెవెన్యూ కారాయ్యలయంలో తాసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు జాతీయ జెండాను ఎగురవేసి మండలం లో 20 కుటుంబాల అభాగ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మునయ్య త్రివర్ణ పతాకాన్ని ఎగుంవేసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు రాం దాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక రక్షక బట నిలయంలో పోలీసులు జాతీయ జెండాను ఎగరవేశారు. మర్రిగూడ మేజర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ వీరమల్ల శిరీష లోకేష్ గౌడ్, ఉప సర్పంచ్ మహేశ్వర0 రమేష్ , యరగండ్లపల్లి గ్రామంలో సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్, శివన్నగూడలో సర్పంచ్ రాపోలు యాద గిరి, రాజుపేటతండాలో సర్పంచ్ కొడాల వెంకటరెడ్డి, కుదబక్షపల్లిలో సర్పంచ్ జయలక్ష్మి పాండుగౌడ్, మేటి చందాపురంలో సర్పంచ్ పదం రవి, తిరుగండ్ల పల్లిలో సర్పంచ్ పందుల లక్ష్మమ్మ, లంకలపల్లిలో సర్పంచ్ పద్మ వెంకటయ్య గౌడ్, అజిలాపురం సర్పంచ్ రొక్కం భాస్కర్ రెడ్డి, కమ్మగూడ సర్పంచ్ విజయ లక్ష్మణ్, రా0రెడ్డిపల్లి సర్పంచ్ లపంగి నరసింహ, సరంపేట సర్పంచ్ నక్క రాములమ్మ, కొండూరు సర్పంచ్ సీతారాం నాయక్, ఒట్టిపల్లి సర్పంచ్ శిరసా వాడ బిక్షమయ్య, ఆయా గ్రామాల సర్పంచ్లు, అధికారులు , స్వచ్ఛంద సంస్థ నాయకులు గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**చండూర్, మేజర్ న్యూస్:** పట్టణం లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోఇందిరా గాంధీ చౌరస్తా సెంటర్లో కోడి గిరి బాబుచేతులమీదగా జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులు కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు మాజీ సర్పంచ్ కలిమికొండ పారిజాత జనార్దన్ , మాజీ పట్టణ అధ్యక్షులు భీమనపల్లి శేఖర్, మాజీ పట్టణ అధ్యక్షులు పున్న ధర్మేంద్ర, పన్నాల లింగ య్య, భూతరాజు వేణు, పట్టణ మహిళా అధ్యక్షురాలు కారింగు పల్లవి , కొనరెడ్డి యాదయ్య, మంచుకొండ సంజయ్,బోడ వెంకటేశం, ఐత రాజు మల్లేష్, కల్లేట్ల మారయ్య, సంకోజు బ్రాహ్మమ్,బెల్లంకొండ శేఖర్, బొమ్మ రాగోని వెంకటేష్, మాస కృష్ణా, ఇరిగి వెంకటేషం,ఇరిగి శంకర్, జూలూరి వెంకటేశం, చొప్పరి లింగయ్య,బోడ యాదయ్య, మొగుదాల దశరథ, చెనగాని కిరణ్, జావీద్,బొమ్మగాని కిరణ్, కారింగు రవి, రవిరాల రాజేందర్, మేడిపల్లి లక్ష్మణ్,చొప్పరి వెంకన్న,కర్నాటి శ్రీను,చేరుపల్లి రాము,సింగపూరం నర్సి రెడ్డి, బొచ్చులా లింగయ్య, ఇడికూడా నరేందర్,దోమలపల్లి జంగయ్య, ఇరిగి శంకరయ్య,ఫకీర్ హమ్మద్,ఏకల ఆంజనేలు,యూత్ కాంగ్రెస్ నాయకులు ఖలీల్, కన్నిబోయిన నాగరాజు, తిరందాసు భాస్కర్,భూషిపాక వాసు, సమీర్, చరణ్, వరప్రసాద్, శశి, బుర్ర మధు, ఇరిగి నాగరాజు పాల్గొన్నారు.



## ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న రామకృష్ణ

**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:**మండల పరిధిలోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఇందిరాల రామకృష్ణ అందిస్తున్న సేవలను గుర్తించి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతులమీదుగా ఉత్తమ సేవాపురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కేంద్రాల అమలులోను డెంగ్యూ, టీబి, లెప్రసీ పాఠశాల ఆరోగ్య,విద్య కార్యక్రమాల్లోనూ రామకృష్ణ సేవలు ప్రశంసించదగిన వన్నారు.ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న రామకృష్ణకు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ నూర్జహాన్ బేగం, ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా రిపబ్లిక్‌డే

**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం గుర్రంపోడ్ లోని లిటిల్ చాంపియన్స్ స్కూల్ లో వివిధ జాతీయ నాయకుల వేశాధారణలతో అలరించారు. చిన్నారుల యొక్క పలు సాంస్కృతిక ప్రదర్శనలు కను విందు చేశాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని కొనియాడారు. భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షులు డాక్టర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవను గుర్తు చేశారు. విధార్దినీ విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండే దేశ పౌరుల హక్కులు, బాధ్యతలను గుర్తు చేయడం చాలా అవసరం అన్నారు. ఈ సందర్భంగా పేరెంట్స్ కు దేశ ప్రజలందరకీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో పాఠశాల డైరె క్టర్ రొండి వెం కన్న, ఇంచార్జ్ కడారి స్వామి,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు బండారు ఉపేందర్, బుషిపాక నరేష్, ఇరిగి సుధాకర్, పిల్లి పరిమళ, చంద్ర కళ, రమాదేవి, హసీనా, అఖిల,జినీ, సుబి, సొనాలి, జ్యోతి పాల్గొన్నారు.



## మత సామరస్యానికి ప్రతీక ఉర్సు ఉత్సవాలు

**చింతపల్లి, మేజర్ న్యూస్:** చింతపల్లి మండలం కురంపల్లి గ్రామంలో 68వ హజరత్ మహబూబ్ సుబాని ఉర్సు ఉత్సవాలలో దేవరకొండ ఎమ్మెల్యే నేనా వత్. బాలునాయక్ ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలునిర్వహించి, ఉర్సు ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకలని ఎమ్మెల్యే. బాలు నాయక్ పేర్కొన్నారు. అన్నిమతాల ప్రజలు కలిసి ఈఉత్సవాలను జరుపుకోవడం సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు కురంపల్లి గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తా మని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్ట. మహేష్, దర్గా కమిటీ సభ్యులు,రవిశంకర్ రెడ్డి , మల్లేష్ ,ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, జిల్లా నాయకులు రఘుమా రెడ్డి ,సంజీవరెడ్డి ,ఎరుకల. వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్థులు, తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సహకారం అందిస్తా

**మునుగోడు,మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నా వంతు సహాయక సహకారాలు అందిస్తానని మధుకర్ ఎంట ప్రైజెస్ ప్రొప్రైటర్ మధుకర్అన్నారు.సోమవారం మండలంలోనికల్వకుంట్ల గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర వేడుకల సందర్భంగా విద్యార్థులకు మధుకర్ ఎంటప్రైజెస్ తరఫున టై, బెల్టు, షూస్ సింగ పంగ (టైలర్)యాదయ్య,మాధవీ లతో పంపించగా వారు అంద జేశారు.ఈ కార్యక్రమంలో నూతన పాలక వర్గం గ్రామ సర్పంచ్ సింగపంగ లక్ష్మమ్మ, యల్లయ్యా, ఉపసర్పంచ్ బొందు రవి, గ్రామ కార్యదర్శి గోసుకొండ మమత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.రవీందర్ రెడ్డి , యుగేందర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్స్, సింగ పంగ మంగమ్మ, బొందు భాగ్యమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ పగిళ్ల పరమేష్, పాఠశాల చైర్మన్ యమున, గ్రామ వార్డు సభ్యులు అయితగోని యాదయ్య, రావుల తిరుమలేష్, సింగపంగ ముత్తయ్య, బొందు అండాలు, కట్ట యాదమ్మ ,సంతోష గ్రామ పెద్దలు, బొందు సుందరయ్య సింగపంగ యాదయ్య సింగపంగ అశోక్, పగిళ్ల యాదయ్య, భయ్యా కిష్టయ్య, గ్రామ యువకులు దినేష్ ప్రదీప్, తేజ, సాయి పాల్గొన్నారు.



## జెండా ఆవిష్కరణ

**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** గుర్రంపోడ్ మండల కేంద్రం లోని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం. ఆర్ఎంపీ డాక్టర్ల అధ్యక్షుడు దాసోజు కృష్ణమాచారి, ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జెండా ఎగరేయడం జరి గింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కృష్ణమాచారి, కార్యదర్శి ఎండి సులే మాన్, గౌరవ అధ్యక్షులు శ్రీశైలం, ఈసీ నెంబర్ సైదులు, సహాయ కార్యదర్శి ప్రభాకర్, మరియు ఈసీ నెంబర్ డాక్టర్ శివ లీల, నర్సిరెడ్డి, కటకం శివ, ఎండి షరీఫ్, బాబా,జితేందర్, వేణుగోపాల చారి, సురేష్ రెడ్డి, శంకర్ రాంబాబు, పాల్గొన్నారు ప్రతి ఒక్కరు మహనీయుల అడుగుజాడల్లో నడవాలని మన ఆశయాలను నెరవేర్చుకోవాలని కోరుతున్నారు.



## గ్రంథాలయంలో జెండా ఆవిష్కరించిన చైర్మన్

**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా గ్రంథాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, ఎ ఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, లైబ్రరీయన్ శ్యాం సుందర్ రెడ్డి, పాఠకులు సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థుల గణతంత్ర దినోత్సవ ర్యాలీ

**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** పీఎంశ్రీ జడ్పీహెచ్ఎస్ నేరేడుచర్ల విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా మెరిట్ స్టూడెంట్స్ కి నగదు ప్రోత్సాహ కాలను, క్రీడాబహుమతులను అందిస్తున్నదాతలు పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి మాజీ సర్పంచ్ కొనతం సత్య నారాయణ రెడ్డి ఉపాధ్యాయులు మధు ద్వయం విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** దిక్లాత్ మర్చంట్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఎంతోమంది అమరవీరుల త్యాగ ఫలితంగా మన దేశానికి స్వాతంత్రం వచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గండూరి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మొరిశెట్టి కోటేశ్వర్ రావు. పట్టణ ఉపాధ్యక్షులు గుంటి మధు, కార్యదర్శి సింగిరికొండ ప్రదీప్, ఈగ వెంకటేశ్వర్లు, పాపనీ యాదగిరి, కర్నాటి సురేందర్, షఫీ, చంద్రశేఖర్, వెంకన్న, గుంటి మధుసూదన్, వెన్న క్రాంతి ఉన్నారు.



# శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వాముల కళ్యాణం.. కమనీయం

**- శివనామస్మరణతో మారుమోగిన చెరువుగట్టు**

**- ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించిన ఎమ్మెల్యే వేముల వీరేశం- పుష్ప దంపతులు**



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :** ప్రముఖ సుప్రసిద్ధ క్షేత్రం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం చెరువుగట్టు గ్రామంలో సోమవారం తెల్లవారు జామున అర్చక బృందం వేద మంత్రాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం- పుష్ప దంపతులు ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. స్వామివారి కల్యాణ వేడుకను తిలకించడానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులు స్వామివారికి, తమ ముక్కులను చెల్లించుకున్నారు. చెరువు గట్టుపై గతంలో 15 సంవత్సరాల క్రితం వచ్చిన జనం, 2026వ సంవత్సరంలో పాల్గొన్నారని ఆలయ ఈవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, ఉప సర్పంచ్, జలంధర్ రెడ్డి, ఆలయ చైర్మన్ వారాల రమేష్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, మర్రి లింగస్వామి, ఇడుపుల సంపత్ కుమార్, అర్చకులు పోతుల పాటి రామలింగేశ్వర శర్మ, ఎల్లెందుల కిట్టు, వడ్డే భూపాల్ రెడ్డి, డీఎస్పీ శివరాం రెడ్డి, సిఐ నాగరాజు, ఎస్సై. విష్ణు పాల్గొన్నారు.

## ప్రతిభ చాటిన ఆలేరు ఎన్సీసీ విద్యార్థులు



**ఆలేరు, మేజర్ న్యూస్:**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ప్రతిభ కనబరిచిన ఆలేరు ఎన్సీసీ విద్యార్థులు బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులు జిల్లా కలెక్టర్ హనుమంతరావు మరియు జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ చేతుల మీదుగా బహుమతులు స్వీకరించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థుల విజయాన్ని పురస్కరించుకుని ప్రధానోపాధ్యాయురాలు మంజుల,ఎన్సీసీ అధికారి దూడల వెంకటేశ్,ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. ఎన్సీసీ విభాగం అన్ని రంగాల్లో ముందుండి,జిల్లా స్థాయిలో అధికారులమెప్పు పొందడం ఆలేరు ప్రాంతానికి గర్వకారణమని పేర్కొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం



**బొమ్మలరామారం, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి అధ్యక్షులు ఉప్పల నరసింహారెడ్డి జెండాను ఆవిష్కరించారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కొండాపురం సర్పంచ్



**మోటకొండూరు, మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని కొండాపురం గ్రామంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కొండాపురం సర్పంచ్ మెటకొండూరు సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొప్పుల వెంకటరెడ్డి జాతీయ జెండా ఎగురవేసి గ్రామ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు స్వాతంత్రం తీసుకువచ్చిన సమరయోధులను గుర్తు చేసుకొని వారు చేసిన త్యాగాలను కొనియాడారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సేవాదల్ కోశాధికారి మధుకి సన్మానం



**నాగారం, మేజర్ న్యూస్:**ఇటీవల తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ కోశాధికారి గా నియామకం అయిన చిప్పలపెల్లి మధుకి తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ సోమవారం రోజు నియామక పత్రం అందజేస్తూ పుష్పగుచ్ఛం,శాలువా తో సత్కరించారు. అదేవిదంగా గాంధీభవన్ లో తెలంగాణ ముఖ్యమంత్రి గౌరవ సలహాదారులు ( ప్రజాసంబంధాల) హర్కర వేణుగోపాల్ ని మరియు టీపీసీసీ కార్యదర్శి కుమార్ రావ్ ని మరియు రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రేఖ బోయలపల్లి ని మర్యాద పూర్వకంగా కలువగా వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు జాజుల వీరయ్య మండల కాంగ్రెస్ నాయకులు చిప్పలపెల్లి రమేష్ గారు,విద్యార్థి నాయకులు తగ్ - ఆఫ్ - వార్ జాతీయ క్రీడాకారుడు పనుమటి సుధీర్ కుమార్,రాజు,సన్నీ ఉన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**రాజపేట, మేజర్ న్యూస్:** మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రదీప్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నాగవేణి, పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ నాయుడు, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ చందా రమేష్, గురుకుల పాఠ శాలలో ప్రిన్సిపల్, విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏఈ,నర్సాపూరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద, సర్పంచ్ ఎమ్మా శిరీష నాగరాజు, నెమిల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పులి రాజు జాతీయ జెండాను ఎగురవేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** తిరుమలగిరి మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ హరిప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లాజరస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ రామచంద్రారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో ఎస్సై వెంకట్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత, 1950 జనవరి 26న మన దేశానికి రాజ్యాంగం అమలులోకి వచ్చింది. అందువలన ప్రతి సంవత్సరం జనవరి 26న. భారత గణతంత్ర దినోత్సవం గా జరుపుకుంటాము. మన దేశ రాజ్యాంగం మన హక్కులతో పాటు కర్తవ్యాలను కూడా నేర్పిస్తుంది. ఐక్యత న్యాయం అనే విలువలతో సాగడం జరుగుతుందని అన్నారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ దయానందశీ, పోలీస్ స్టేషన్లో ఎస్సై క్రాంతి కుమార్, అన్నారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కుంచాల శ్రీనివాసరెడ్డి, తుంగతుర్తి మల్లె పాక సాయిబాబా, సంగం కళకోట్ల మల్లేష్ , కేశవపురం మిరియాల శ్రీనివాస్,బండ రామారం కోరుకుప్పుల నరేష్ గౌడ్, వెంపటి తప్పెట్ల ఎల్లయ్య, కొత్తగూడెం మేడుల రమేష్, కరివిరాల మోర సంధ్య, తూర్పు గూడెం దాసరి ఎల్లమ్మ, గొట్టిపర్తి చిలుకల మంజుల, సింగారం తండా గుగులోతు సుధాకర్, రావులపల్లి చింతకుంట్ల మనోజ్ తదితర గ్రామాలలో నిర్వహించినారు.

## రోజుకు ఒక రూపాయి పోస్టర్ ఆవిష్కరణ



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:**ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం నూతనంగా అందిస్తున్న రోజుకు ఒక రూపాయి ఆర్థిక భరోసా కు సంబంధించిన పోస్టర్, బాండ్ ఆవిష్కరణ చేయడమైనది. ఈ భరోసా వలన యాదాద్రి జిల్లాలో ఫోటో గ్రాఫర్స్ అందరికి ఆర్థిక సహాయం అందుతుంది. తన కుటుంబ సభ్యులకు కూడా సహాయ అందించే దిశాగా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భోగ.చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిల్లా.హరిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు యమల.అప్పల రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మగాని.గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు చాట్లపల్లి.సిద్దు, పందిరి రమేష్ , జిల్లా పిఆర్వో భేతి రవి కుమార్, రామన్నపేట పిఆర్వో భాషమల్ల సంతోష్ కుమార్, యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కర్రే.శ్యామ్, ప్రధాన కార్యదర్శి కందోజు.రవి కిరణ్, భోగ.శేఖర్, సంతోష్, స్వామి నాయక్, యాదగిరిగుట్ట మండల ఫోటోగ్రాఫర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**హాలియా, మేజర్ న్యూస్:** హాలియా పట్టణంలోని ఆకాంక్ష ప్లేవే స్కూల్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. డైరెక్టర్ ఉన్నం శ్రీను బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మహానీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ గీతాలాపన గావించారు. కరస్పాండెంట్ మోహన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తిని చాటుతూ మహనీయుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోదాల రవీందర్,ప్లేవే స్కూల్ ప్రిన్సిపాల్ కూరపాటి దేనిజా,మహమ్మద్ కరీం ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.